


## డ్రగ్స్ వ్యతిరేక అవగాహన ర్యాలీ

### - ఆదిత్య డిగ్రీ విద్యార్థులు

**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్, డీఎఫ్ఏపి (డ్రగ్ ఫ్రీ ఆంధ్ర ప్రదేశ్) ఆధ్వర్యంలో డ్రగ్ రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలియజేశారు. మత్తు పదార్థాల వ్యతిరేకతపై అవగాహన కల్పిస్తూ, ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేయాలనే ఉద్దేశంతో ఉన్నత విద్యా మండలి ఆదేశాల మేరకు ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో "సే నో టు డ్రగ్స్" అనే అంశంపై అవగాహన ర్యాలీ జరిగింది. ఈ అవగాహన ర్యాలీ కళాశాల నుండి ప్రారంభమై లక్ష్మీనారాయణ నగర్, అయోధ్య నగర్, శాంతినగర్ మీదుగా మదర్ థెరిస్సా విగ్రహం వద్ద మానవ హారంగా ఏర్పడి పల్లంరాజు నగర్ మీదుగా సాగింది. ప్రజలకు అవగాహన కలిగే విధంగా మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి అని నినాదాలను చేస్తూ విద్యార్థులు నడిచారు. విద్యార్థులు తయారుచేసిన పోస్టర్లను ఈ ర్యాలీలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను డైరెక్టర్ డాక్టర్ నాయుడు అభినందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన డీఎఫ్ ఏపీ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇన్చార్జి మూర్తి, డీఎఫ్ ఏపీ నోడల్ ఆఫీసర్ టి తేజేశ్వరరావు , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఐ గౌరిప్రియ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

18వ
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
సోమవారం,23 డిసెంబర్ 2024


# పారిశ్రామిక రంగానికి తొలి అడుగులు

- కుటీర పరిశ్రమల నుంచి కార్పొరేట్ స్థాయికి
- ఇంటికో పారిశ్రామికవేత్త లక్ష్యం
- స్వర్ణాంధ్ర విజన్-2047 లక్ష్యసాధనకు కృషి
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఇన్ కోనసీమ సదస్సులో మంత్రి సుభాష్




రామచంద్రపురం,మేజర్న్యూస్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని, స్వర్ణాంధ్ర విజన్-2047 లక్ష్యసాధన దిశగా కృషి చేసి ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురంలో స్పీడ్ అఫ్ డూయింగ్ బిజినెస్ ఇన్ కోనసీమనినాదంతో అవగాహన కార్యక్రమం ఆదివారం స్థానిక వివిఎస్ఎం ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో జరిగింది. తొలుత ఈ సమావేశాన్ని మంత్రి సుభాష్, జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో తొలిసారిగా రామచంద్రపురం నియోజవర్గంలో చేపట్టిన సూక్ష్మ, చిన్న,మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటు అవగాహన కార్యక్రమం నిర్వహించడం ద్వారా నిరుద్యోగం నిర్మూలించి, వారిలో ఆత్మస్థైర్యం నింపేందుకు తొలిమెట్టు పడిందని అన్నారు. స్వర్ణాంధ్ర సృష్టికర్త రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్-2047 లక్ష్యంగా ఈ అవగాహన సమావేశం రామచంద్రపురం నుంచి మొదలుపెట్టడం జరిగింది అన్నారు. కోనసీమ పరిశ్రమలు స్థాపించడానికి అనువైన ప్రాంతం అని, వ్యవసాయ ఆధారిత, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, ఎంఎస్ఎంఈ ల స్థాపనకు అనుకూలంగా ఉన్న ప్రాంతమని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం మేరకు యువ పారిశ్రామికవేత్తలను తయారు చేయడమే మాలక్ష్యంఅన్నారు. రాష్ట్రంలో ప్రతి నియోజక వర్గంలో ఎంఎస్ఎంఈల ద్వారా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసి,బ్యాంకుల ద్వారా రుణసదుపాయం అందించి ప్రోత్సహిస్తామన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేస్తామన్నారు. తనకు రాజకీయాలు కొత్త ఏమో కానీ, సేవా తత్వానికి, మానవత్వానికి మాత్రం పాతవాడినేనని,గత15 సంవత్సరాలు గా సేవలందిస్తున్నా అన్నారు. నన్ను నమ్మి గెలిపించిన రామచంద్రపురం ప్రజల కోసం అహర్నిశలు శ్రమించి వారి బాగు కోసం, వారు అభివృద్ధి కోసం కష్టపడి పని చేస్తానని హామీ ఇచ్చారు. తనను గెలిపించిన రామచంద్రపురం ప్రజలకు సదా రుణపడి ఉంటానన్నారు. పరిశ్రమల స్థాపనకు అన్ని విధాలుగా సహకరించి, బ్యాంకు రుణాలు కూడా వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. అవసరమైతే పెట్టుబడిదారులను కూడాతీసుకొస్తాం...సంకల్పంతోరండిమీబాధ్యత మేము తీసుకుంటాం.. పరిశ్రమలు స్థాపిద్దాం అని భరోసా ఇచ్చారు. జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ కోనసీమను అభివృద్ధి చేసేందుకు మంత్రి సుభాష్ తీసుకున్న నిర్ణయం అభినందనీయమని,ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఇంటికి ఒకపారిశ్రామిక వేత్తను తయారుచేసే ప్రక్రియలో తాను పూర్తిస్థాయిలో సహకరిస్తానన్నారు. ఎంఎస్ఎంఈ అవగాహన కోసం రాష్ట్రంలో తొలిసారిగా రామచంద్రపురంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం ఆనందకరమన్నారు. ఇదేతరహాలో ప్రతి నియోజక వర్గంలోనూ సమావేశాలు ఏర్పాటు చేస్తామన్నారు. తన ప్రజలకు మేలు చేయాలని మంత్రి సుభాష్ ఆరాటపడుతుంటారని అన్నారు. గతంలో ఉన్న ఈసీ ఆఫ్ డూయింగ్ ని కూటమి ప్రభుత్వం స్పీడ్ అప్ డూయింగ్ గా మార్చి వేగవంతంగా సేవలు అందేలా కృషి చేస్తుందన్నారు. కోనసీమ జిల్లాలో యువత ఉత్సాహంతో ఉన్నారని వారికి చేయూతనిస్తే ముందుకు దూసుకుపోతారన్నారు. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యనందరావు మాట్లాడుతూ జిల్లాకే తలమానికంగా నిరుద్యోగులైన యువతీ, యువకుల కోసం స్కిల్ డెవలప్మెంట్, పారిశ్రామీకరణ విధానం, ప్రభుత్వం అందించే స్కీములు, కోసం అవగాహన కల్పించడం పట్ల మంత్రి సుభాష్ చర్యలు తీసుకోవడం గొప్ప విషయమన్నారు. ఈ సమావేశంలో కూటమి సీనియర్ నాయకులు, మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం, రెవెన్యూ డివిజనల్ అధికారి అఖిల, వికాస ప్రాజెక్ట్ డైరెక్టర్ లచ్చారావు, తహసిల్దార్ ఎం.సావిత్రి, ప్రముఖ వైద్యురాలు ఆశ్లేష, కూటమి నాయకులు,పెద్ద ఎత్తున యువతీ,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు ఆరోగ్య భద్రతకు సి.ఎం. రిలీఫ్ ఫండ్ ద్వారా సాయం



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** అనారోగ్యంతో బాధపడుతున పేద ప్రజలకు ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు సి.ఎం. రిలీఫ్ ఫండ్ ద్వారా సాయం అందిస్తున్నట్లు కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ పేర్కొన్నారు. కాకినాడ గొడారిగుంటలోగల కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ నివాసంలో సి.ఎం. రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో బాగంగా రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటే శ్వరరావు నానాజీ లబ్ధిదారులకు సి.ఎం. రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసారు. అదేవిదంగా జనసేన పార్టీ క్రియాశీల సభ్యులకు ఇన్సూరెన్స్ చెక్కులను బాధితులకు పంపిణీ చేసారు. ఈ కార్యక్ర మంలో జనసేన పార్టీ కరప మండల అధ్యక్షులు బండారు మురళీ, జనసేన పార్టీ నాయకులు తాటికాయల వీరబాబు, శ్రీరంగు శ్రీను, పెనుగుదురు జనసేన పార్టీ అధ్యక్షులు గంటా నాని బాబు, భవాని, రాజబాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సుప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస్ రామానుజన్ జయంతి వేడుక




**రావులపాలెం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల రావులపాలెంలో భారతదేశ సుప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస్ రామానుజన్ జయంతి, జాతీయ గణిత దినోత్సవం గణిత శాస్త్ర అధ్యాపకులు బి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, ప్రిన్సిపాల్ డాక్టర్ వి.శ్రీనివాసరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగినది. ముందుగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణిత శాస్త్ర ప్రధాన అధ్యాపకులు ఎన్.ఎస్ .వి.కిరణ్ కుమార్ విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ భారతదేశానికే కాకుండా ప్రపంచ దేశాలలో కూడా ప్రసిద్ధి చెందిన గణిత శాస్త్రజ్ఞుడని, రామానుజన్ ప్రముఖ మైన నెంబర్ 1729 అని, ఈయనకు నంబర్ థీరీ అనంతమైన అద్వితీయమైన కృషికి ఎన్నో అవార్డులు వచ్చాయని, ప్రపంచవ్యా ప్తంగా గుర్తింపు కూడా వచ్చిందని, ప్రతి వ్యక్తి కూడా తమ దైనందిన జీవితంలో లెక్కలను ప్రధానంగా ఉపయోగిం చాలని, వాటిని సులభతరంగా ఏ విధంగా చేయవచ్చు మొదలగు వాటిపై ఎన్నో సిద్ధాంతాలు ఈయన కనుక్కున్నాడని, ఈయన కృషిని గుర్తించి భారతదేశం ఈయన జన్మదినాన్ని డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. ఆనంతరం వ్యాసరచన,క్విజ్, వక్తృత్వపు పోటీలు నిర్వహించి విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి ఎస్.అరుణ్ కుమార్, అధ్యాపకులు సుభాషిని, రజని, సుమలత, సోని, రమేష్ బాబు, సిద్ధార్థ, రాజేంద్ర, యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం కాకినాడలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార (పీజీఆర్ఎస్) వేదిక కార్యక్రమం

- జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ ఎస్) కార్యక్రమం జిల్లా స్థాయిలో 23, సోమవారం కాకినాడ కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో ఉదయం 10:00 గంటల నుంచి 01:00 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు. మండల స్థాయిలో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్) కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు అందరూ విధిగా ఉదయం 9:30 గంటలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదేశించారు. అర్జీదారులు ఈ విషయాన్ని విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

## అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదానం భవన నిర్మాణానికి ఆదివారం భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన బోయినపల్లి రామచంద్రరావు, సునీత దంపతులు రూ.లక్ష విరాళాన్ని అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

## బ్రతకమంటారా ! చావమంటారా..? దుర్వాసనతో అనారోగ్య పాలవుతున్నాం..

- జడ్పీ సమావేశంలో రూరల్ జడ్పీటిసి కిట్టు ఆవేదన



**కాకినాడ రూరల్,మేజర్న్యూస్ :** కాకినాడ రూరల్ ప్రాంతంలో ఉన్న వాకలపూడి, సూర్యారావుపేట,రమణయ్యపేట, పెనుమర్తి, తమ్మవరం తదితర గ్రామాల్లో ప్రజలు బ్రతకాలా, చావాలా అని జిల్లా పరిషత్ సమావేశంలో రూరల్ మండల జడ్పీటిసి సభ్యులు నురుకుర్తి రామకృష్ణ(కిట్టు)తీవ్రస్థాయిలో అధికారులపై వ్యాఖ్యానించారు. ఫ్యాక్టరీల నుంచి వచ్చే దుర్వాసనతో అనారోగ్యాలు పాలవుతున్నా మని, దీనిపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవా లని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జెడ్పీ స్థాయి సమావేశంలో రూరల్ మండలం జడ్పీటిసి నురుకుర్తి రామకృష్ణ (కిట్టు) డిమాండ్ చేశారు. అధికారులు తమ ప్రాంతంలో పల్లె నిద్ర చేయాలని అలా అయితే అక్కడ ప్రజలు పడుతున్న వెతలు కనీసం అధికారులకు అర్థమవుతుందని అన్నారు.

రూరల్ ప్రాంతంలో ఇంతకుముందు ఎప్పుడూ చూడనటువంటి అత్యంత భయంకరమైన దుర్వాసన ఫ్యాక్టరీల నుంచి వస్తుందని, ఈ దుర్వాసన ఎక్కడి నుంచి వస్తుందో ఎందుకు వస్తుందో అధికారులు నిగ్గు తేల్చాలని ఆయన డిమాండ్ చేశారు. దాదాపు లక్ష పైచిలుకు జనాభా ఉన్న ఈ ప్రాంతాలలో అత్యంత తీవ్రమైన దుర్వాసనతో ప్రజలు పడుతున్న బాధలు వర్ణణాతీతమని, చిన్నపిల్లలు, వృద్ధులు ఈదుర్వాసన వల్ల అనారోగ్యం పాలై ఆసుపత్రులు వెంట తిరుగుతున్నారని, జిల్లా స్థాయి అధికారులు వెంటనే దీనిపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన సభలో కోరారు.

## పరిశ్రమల స్థాపన కోసం కోటిపల్లి రేవు సమీపంలో 350 ఎకరాల స్థలం గుర్తించాం



- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : స్వయం ఉపాధి రంగాన్ని ప్రోత్సహిస్తూ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) ద్వారా పరిశ్రమలు స్థాపన కోసం కోటిపల్లి రేవు సమీపంలో 350 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించామని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వెల్లడించారు. రామచంద్రపురంలోని వివిఎస్ఎం కళాశాల ప్రాంగణంలో జరిగిన అవగాహన సమావేశంలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తామని, దేశ వర్తమాన భవిష్యత్తును ప్రభావితం చేసేది వారేనన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కృషితో రాష్ట్రానికి లక్ష 50 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. పర్యాటక రంగాన్ని కుడా పారిశ్రామిక రంగంగా గుర్తించారని, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు రావాలని పిలుపునిచ్చారు. పార్టీలతో ప్రమేయం లేకుండా అందరికీ ప్రోత్సాహం ఇస్తామన్నారు. వైసీపీ పాలనలో 8 పెద్ద పరిశ్రమలు వెనక్కి తిరిగి పోయాయని విమర్శించారు. దేశంలో 4 వేలు చొప్పున పింఛన్ ఇచ్చే రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ఒకటేనని, ఆ ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. భర్తలను కోల్పోయిన 125 మంది వితంతువులను గుర్తించి వారితో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు రామచంద్రపురంలో 6 ఎకరాల స్థలం గుర్తించామన్నారు. రామచంద్రపురం నియోజవర్గంలో మండలానికి ఒక ఈట్ స్ట్రీట్ ఏర్పాటు చేస్తామని, అలాగే బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు, వృద్ధ,అనాథ ఆశ్రమాలు ఏర్పాటుకు కృషి చేస్తామని ప్రకటించారు. సంపదతోనే సృష్టి, పేదరికం లేని సమాజం సాధ్యమవుతుంది అన్నారు. ఒకపక్క ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు ఇస్తూనే, స్వయం ఉపాధి రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి సుభాష్ వెల్లడించారు. నైపుణ్యమే పెట్టుబడిగా యువత ముందుకు రావాలని మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. ఆత్మవిశ్వాసం దృఢ సంకల్పం, బలమైన కోరిక ఉంటే అనుకున్నది సాధించవచ్చని అన్నారు.

## ఏపీ బీసీ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్





రామచంద్రపురం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ నిబంధనల మేరకు మెనూ ప్రకారం ప్రతిరోజు ఆరోగ్యకరమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ గురుకుల సంక్షేమ అధికారులను ఆదేశించారు. మండల పరిధిలోని వెలంపాలెం మహాత్మా జ్యోతిరావు పూలే ఏపీ బీసీ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన బాలికలను వసతి గృహ స్థితిగతులు కల్పిస్తున్న సౌకర్యాలు మెనూ అమలు తరగతులు నిర్వహణ అంశాలపై ఆరా తీశారు. స్టడీ అవర్స్ నిర్వహణ, పదో తరగతి విద్యార్థులకు వంద రోజు లు కార్యాచరణ ప్రణాళిక అమలు తీరు గురుకులంలో త్రాగునీటి సౌకర్యాలు మరుగుదొడ్లు బాత్రూములు తరగతి గదులు వంటగది డైనింగ్ హాలు, స్టోర్ రూమ్ల స్థితిగతులను ఆయన పరిశీలించారు. బాలికలను గురుకుల సమస్యల పట్ల ఆరా తీయగా వర్షాలు పడినప్పుడు స్లాబ్ లీక్ అవుతోందని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా, భవనం శిథిలావస్థకు చేరుకుందని వేరే ప్రైవేట్ అద్దె భవనంలోకి గురుకులాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. బాలికల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ గురుకుల అధికారులకు సూచించారు. ఎటువంటి ఒత్తిళ్లకు గురికాకుండా బాలికలు ప్రశాంత వాతావరణంలో విద్యను అభ్యసించి నేటి పోటీ ప్రపంచంలో రాణించేలా ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది ఉజ్వల భవిష్యత్తును పొందే విధంగా ఉపాధ్యాయ సమాజం అంకితభావంతో పాటుపడాలని సూచించారు. గురుకుల పాఠశాల పరిసరాలు పరిశు భ్రంగా ఉండేలా పారిశుధ్య నిర్వహణ ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర పురం ఆర్డిఓ డి.అఖిల, తాసిల్దార్ సావిత్రి, గురుకుల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## నిర్మాణరంగానికి "హోమ్ ఎక్స్పో" అద్భుత వేదిక - విజయకృష్ణ




**కాకినాడ,మేజర్న్యూస్ :** క్రెడయ్ కాకినాడ శాఖ ఆధ్వర్యంలో జనవరి 24 నుండి మూడు రోజులపాటు ఆరవ "హోమ్ ఎక్స్పో"ప్రదర్శనను స్థానిక ఎస్సార్ఎంటి ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్నట్లు క్రెడయ్ కాకినాడ శాఖ అధ్యక్షులు విజయకృష్ణ తెలిపారు. ఆదివారం స్థానిక క్రెడయ్ కార్యలయంలో ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా విజయకృష్ణ మాట్లాడుతూ ఈ ప్రదర్శనలో సుమారు 72 స్టాల్స్ను ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో బిల్డింగ్ మెటీరియల్స్, ప్రాపర్టీస్ మరియు హోమ్ లోన్స్ తాలూకు వివిధ స్టాల్స్ వుంటుందన్నారు. హోమ్ ఎక్స్పో" ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమంతోపాటు నిర్మాణ రంగంలో ఎదురౌతున్న సమస్యల పరిష్కారానికి ఆయా సంస్థలకు చెందిన నిపుణులు పలు సూచనలు చేస్తారని వివరించారు. ఆధునిక టెక్నాలజీని కూడా అందుబాటులోకి తీసుకురావడం ద్వారా గృహనిర్మాణ దారులకు సహాయ సహకారాన్ని కూడా అందచేస్తారని తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా నిర్వహించిన హోమ్ ఎక్స్పో ద్వారా ఎంతో మందికి గృహ నిర్మాణ రంగానికి ప్రయోజనం చేకూరడమే కాక పర్యావరణ పరిరక్షణ విజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి ఈ ప్రదర్శన ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గృహ నిర్మాణానికి కావలసిన అన్ని వస్తువులు నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. దేశంలోని ప్రముఖ కంపెనీలు కు చెందన ఉత్పత్తులు ప్రదర్శనలో ఏర్పాటు చేస్తున్నారని, ఈ ప్రదర్శన ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడానికి ఉత్తమమైన వేదికగా విజయకృష్ణ వివరించారు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.గృహ నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సూచనలు,సహకారం అందించేందుకు సంబందించిన విభాగాలు కూడా ఈ ప్రదర్శనలో పాల్గోనేందుకు వస్తున్నారని అన్నారు. మూడు రోజులపాటు నిర్వహించనున్న ఈ ప్రదర్శన విజయవంతానికి కమిటీ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని చెప్పారు.క్రెడయ్ కాకినాడశాఖ ప్రధాన కార్యదర్శి టీ.వీ.రమణారావు, క్రెడయ్ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు జి.వి.ఎస్.టి.రాయుడు,కాకినాడ శాఖ ఉపాధ్యక్షులు చక్రధరరావు, కోశాధికారి పురం రాంబాబు,పూర్వపు అధ్యక్షులు వి.ఎస్.ప్రసన్న, ఎస్.ఎస్.బలరాం, కార్యవర్గ సభ్యులు ముద్రగడ శ్రీనివాసరావు, ఎస్.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మోడరన్ అడాప్షన్ కమ్ స్కాలర్షిప్ టెస్ట్కి విశేష స్పందన



**రామచంద్రపురం,మేజర్న్యూస్ :** ఆదివారం మోడరన్ జి.ఆర్.సి జూనియర్ కాలేజీ నందు నిర్వహించిన అడాప్షన్ కమ్ స్కాలర్షిప్ టెస్ట్కి విశేష స్పందన వచ్చిందని మోడరన్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో వివిధ పాఠశాలలకు సంబంధించిన 981 విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. ఫలితాలు త్వరలోనే ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగిన పేరెంట్స్ అవేర్నెస్ మీట్ లో డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... టెన్త్ అనేది విద్యార్థికి అత్యంత క్రియాశీల దశ అని పేర్కొన్నారు. ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల ప్రోత్సాహం విద్యార్థులకు కీలకమైనదన్నారు.అనంతరం ఇంటర్ ప్రిన్సిపాల్ సి.హెచ్.రాజేష్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మక జేఈఈ, నీట్ పరీక్షల్లో తమ మోడరన్ జూనియర్ కాలేజి విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకు సాధించడం ఆనందుదాయకమని, తమ సంస్థ ఫీజుల్లో కోపరేటి వ్గా, ఫలితాల్లో కార్పొరేట్గా నిలుస్తుందని గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం పటిష్టమైన విద్యా ప్రణాళిక వల్ల రాష్ట్ర స్థాయిలో అత్యు త్తమ ర్యాంకులు, మార్కులు సాధించగలుగుతున్నామని పేర్కొన్నారు. అనంతరం మోడరన్ విద్యాసంస్థల అధినేత జి.వి.రావు సమిష్టిగా అడాప్షన్ కమ్ స్కాలర్షిప్ టెస్టును విజయవంతంగా నిర్వహించిన మోడరన్ విద్యాసంస్థల అన్ని విభాగాల సిబ్బందిని అభినందించారు. డిగ్రీ అకాడమిక్ డైరెక్టర్ కె.సాయిరాం చౌదరి, హైస్కూల్ హెడ్ మాస్టర్ ఎం.చిట్టిబాబు, ఇంటర్ వైస్ ప్రిన్సిపాల్ పి.ఎస్.ప్రకాష్, అకాడమిక్ అడ్వైజర్ సి.హెచ్. శ్రీనివాస్, మోడరన్ స్టాఫ్ పాల్గొన్నారు.

సూర్య
తూర్పుగోదావరి
సోమవారం,
23 డిసెంబర్ 2024


## నేడు 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ' నిర్వహణ - ఆర్డీఓ శ్రీరమణి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహణ జరుగుతుందని, ఆర్డీఓ కె.శ్రీ రమణి తెలిపారు. కావున డివిజన్‌లోని 11 మండలాల పరిధిలో గల ప్రజలు ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను సద్వినియోగం చేసుకోవలసినదిగా ఆమె తెలిపారు.

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్ధానం నందు అన్నదానం



– పాల్గొన్న భక్తులు

**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్ధానం నందు ఆదివారం దేవస్ధాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో అమ్మవారి దర్శనానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చు భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఆదివారం అన్నప్రసాద వితరణ దాతలు తాటిపర్తి వాస్తవ్యులు గోపు రాజా, దేవి శ్రీరామలక్ష్మి, మరియు పెద్దాపురం వాస్తవ్యులు పసుపులేటి జితేష్ శంకర్ వారి సహకారంతో నిర్వహించినట్లు దేవస్ధాన అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.


# కళలకు, క్రీడలను వేదిక రాజమహేంద్రవరం

**– క్రీడలను ప్రోత్సహించే దిశగా కార్యాచరణతో కూటమి ప్రభుత్వం ఉంది**
**– వాలీబాల్,ఫుట్బాల్,కోకో,కబాడీ వంటి మల్టీపర్పస్ క్రీడలు నిర్వహించేందుకు స్టేడియంలో అభివృద్ధి చేస్తాం**
**– క్రీడల్లో విజేతలుగా రాణించిన క్రీడాకారులకు ఉద్యోగాల్లో రిజర్వేషన్**
**– శాప్ చైర్మన్ ఏ.రవినాయుడు**



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం కృతనిజంతో ఉందని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు.ఆదివారం స్ధానిక మున్సిపల్ స్టేడియంలో ఆయన రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చియ్య చౌదరితో కలిసి స్టేడియంను పరిశీలించారు. అనంతరం శాప్ చైర్మన్ ఏ.రవినాయుడు మీడియాతో మాట్లాడుతూ రాజమహేంద్ర వరం కళలకు, క్రీడలను వేదికగా ఉండాలని ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఆలోచన అన్నారు. ఆ మేరకు స్ధానిక సీనియర్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చియ్య చౌదరి రాజమహేంద్రవరంలో క్రీడలను ప్రోత్సహించే దిశగా కార్యాచరణ రూపకల్పన చేసి గత టిడిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. రాజమహేంద్రవరం నడి ఒడ్డున ఉన్న స్టేడియంను మల్టీపర్పస్ స్టేడియంగా నిర్మించడం వలన రాజమహేంద్రవరంతో పాటు చుట్టుపక్కల ప్రాంత యువత జాతీయస్ధాయిలో క్రీడలు పోటీల్లో పాల్గొనే విధంగా శిక్షణ పొందేందుకు చక్కటి వేదిక అన్నారు. తద్వారా జాతీయస్ధాయిలో ఈ ప్రాంతపు యువత క్రీడల్లో తమదైన శైలలో క్రీడలను అవకాశం ఉందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో అడిగిన వెంటనే క్రీడా వికాస్ కేంద్రం రూపకల్పనకు నిధులు మంజూరు కూడా చేయడం జరిగిందన్నారు. తదుపరి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం క్రీడల పట్ల అవగాహన లేకపోవడం వలన దీనిపై దృష్టి సారించాలేదన్నారు. ఈ స్టేడియంపై అవగాహన లేకుండా గత ప్రభుత్వ నాయకులు క్రికెట్ స్టేడియంగా శంకుస్ధాపన కూడా చేశారన్నారు. గతంలో ఈ స్టేడియంలో వాలీబాల్, ఫుట్బాల్, కోకో,కబాడీ వంటి మల్టీపర్పస్ క్రీడలు ఆటలు నిర్వహించేందుకు డిపిఆర్‌ని కూడా సిద్ధం చేయడం జరిగిందన్నారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో క్రీడలకు పెద్దపీటు వేసిఅభివృద్ధి చేయడం జరుగుతుందని కూటమి ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. అసంపూర్తిగా ఉన్న క్రీడా వికాస్ కేంద్రంపై దృష్టి సారించడం జరుగుతుందన్నారు. స్ధానిక మున్సిపాలిటీ, స్పోర్ట్స్ అథారిటీ స్టేడియం నిర్మాణ దిశగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు విజన్ 2020తో హైదరాబాదు నగరం వేగవంతంగా అభివృద్ధి చెందిందన్నారు. అదే తరహాలో విభజన అనంతరం ఆంధ్ర ప్రదేశ్ క్రీడా వికాస అభివృద్ధిగా దిశగా జరగాలని సత్సంకల్పంతో 2016-17లో క్రీడా వికాస కేంద్రాలకు నిధులు కూడా మంజూరు చేయటం జరిగిందన్నారు. తదుపరి వచ్చిన ప్రభుత్వం క్రీడలకు సరైన ప్రోద్బలాన్ని ఇవ్వలేదన్నారు. రాష్ట్రాన్ని క్రీడా ఆంధ్రప్రదేశ్ గా మార్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా క్రీడాకారులకు 3శాతంజాబ్‌రిజర్వేషన్, జాతీయస్ధాయిలో క్రీడాకారులకు 5 శాతం, ఒలంపిక్స్ తో క్రీడల్లో విజేతలుగా రాణించిన వారికి రు.7 కోట్ల నగదు పురస్కారంతోపాటు గ్రూప్ ఒన్ ఉద్యోగాల్లో నియామకం జరుగుతుందన్నారు. రాజమండ్రి రూరల్ శాసనసభ్యుడు గోరంట్ల బుచ్చయ్యచౌదరి మాట్లాడుతూ రాజమండ్రి నడిబొడ్డున ఉన్న స్టేడియం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.

## శాప్ చైర్మన్ ఏ.రవినాయుడును కలిసిన బి.సామ్యూల్‌రాజు



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్‌గా ఎన్నికైన పదవీ బాధ్యతలను స్వీకరించిన తొలిసారిగా రాజమహేంద్రమునకు అధికారికంగా పలు కార్యక్రమాలకు విచ్చేశారు. అనిమిని రవి నాయుడు వాక్కు ఇండియా ఆంధ్రప్రదేశ్ కిక్ బాక్సింగ్ ప్రో అసోసియేషన్ తరపునుంచి ఆంధ్రప్రదేశ్ సెక్రెటరీ బీ. సామ్యూల్ రాజు ఈస్ట్‌గోదావరి జిల్లా పురోహిక్ బాక్సింగ్ నుంచి ట్రెజరర్ వి.కృష్ణ బాబు కలిసి త్వరలో ప్రో ఛాంపియన్షిప్ స్టేట్ లెవెల్ జరుపనున్నామని తెలియపరచడం పర్మిషన్ తీసుకోవడం జరిగింది.బి.విజయబాబు ఆధ్వర్యంలో మినిస్టర్‌ని కలవడం జరిగింది. అతి త్వరలోనే రాజమండ్రిలో ప్రో ఛాంపియన్షిప్ స్టేట్ లెవెల్ జరుపబడుతుందని ఈ కాంపిటీషన్ ని ఆర్గనైజింగ్ చేసేది ది షావలన్ డ్రాగన్ టైగర్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ వారు కండక్ట్ చేయడం జరుగుతుందని ఈసందర్భంగా వారు తెలిపారు.

## మల్లిశాలలో పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** మల్లిశాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-2008వ సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల కలయిక పరిచయ వేదిక ఏర్పాటు చేశారు. 16 సంవత్సరాల క్రితం తమ మిత్రులతో తమ స్నేహితురాళ్లతో చదువుకున్న వారందరూ ఒక్కటిగా, ఆప్యాయంగా పలకరించు కుంటూ పరిచయాలు చేసుకుంటూ ఆహ్లాదకరంగా గెట్ టు గెదర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమతో 16 సంవత్సరాల క్రితం చదువుకున్న మిత్రులందరూ కలుసుకుని ఒకే చోటకు రావడం ఎంతో సంతోషంగా ఉందని మల్లిశాల జిల్లా పరిషత్ హై స్కూల్లో చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు ప్రభుత్వ రంగ ఉద్యోగాలతో పాటు అనేక ప్రైవేటు రంగ ఉద్యోగాలతో స్థిరపడ్డారన్నారు.కొంత మంది స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకుని మరికొంత మందికి ఉపాధి కల్పించడం అభినందనీయమన్నారు. మాకు విద్యలు నేర్పిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా వారు ఎక్కడున్నా సంతోషంగా ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థిస్తున్నామన్నారు.నాటి ట్యూషన్ మాస్టర్ ను ఘనంగా సన్మానించి సత్కరించారు.అనంతరం తోటి స్నేహితులతో కలిసి నాటి మధుర స్మృతులు గుర్తు చేసుకుంటూ నృత్యాలు చేశారు.

## 3వ రోజుకు 'వెలుగు' యానిమేటర్ల దీక్షలు



**రంపచోడవరం,మేజర్‌న్యూస్:** ఆదివారం రోజు శెలవు అయినప్పటికీ అధికారులు లేకపోయినా తమ సమస్యలు పరిష్కారం కోసం వెలుగు యానిమేటర్లు దీక్షలు కొనసాగించారు. రంపచోడవరం ఐటీడీఏ ఎదురుగా తమ సమస్యలు పరిష్కారం కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం నాటికి మూడో రోజుకు చేరాయి. ఆదివారం సెలవు రోజు అయినప్పటికీ అధికారులు లేకపోయినా టెంట్ వద్దే కూర్చొని దీక్షలు చేసిన విఓఎ లు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విఓఎ ల సమస్యలు పరిష్కారం చెయ్యాలని, లేనిపక్షంలో తమ ఆందోళన మరింత ఉధృతం చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో 58 మంది వివోఏలు పాల్గొన్నారు.

వెలుగు యానిమేటర్ల (విఓఎలు) సమస్యలు పరిష్కరించాలని రంపచోడవరం ఐటీడీఏ ముందు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నారు. సిఐటియు ఆధ్వర్యంలో వెలుగు యానిమేటర్ల రిలే నిరాహార దీక్షల శిబిరాన్ని సందర్శించిన సిఐటియు జిల్లా అధ్యక్షులు మట్ల వాణీశ్రీ, జిల్లా ఉపాధ్యక్షులు కె.శాంతిరాజు మాట్లాడుతూ రంపచోడవరం, దేవీపట్నం మండలాల వెలుగు యానిమేటర్లు 16 మందికి గత 17 నెలలుగా గంగవరం మండలంలో ఒకరికి 59 నెలలుగా వేతన బకాయిలు ఉన్నాయని, ఆ వేతనాలు చెల్లించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని అనేకసార్లు ఉన్నతాధికారులకు, జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి, అలాగే వెలుగు అధికారులకు వినతి పత్రాల ద్వారా సమస్యలు తెలియజేసినప్పటికీ నేటికీ పరిష్కారం కాలేదని, సమస్యలు పరిష్కరించాలని దీక్షలు చేపట్టారని, వెలుగు యానిమేటర్ల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని, తక్షణమే వెలుగు అధికారులు స్పందించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెలుగు యానిమేటర్లు సమస్యలు పరిష్కరించడంలో స్పందించి చొరవ చూపాలన్నారు. యానిమేటర్లపై చిన్నచూపు తగదన్నారు. మూడు సంవత్సరాల కాల పరిమితి సర్క్యులర్ ను రద్దు చేయాలని, బకాయి పడ్డ వేతనాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని, టి.ఎ.డి.ఎ లు ఇవ్వాలని, రాజకీయ పార్టీ నాయకులు, అధికారులు వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి అరగాటి రామకృష్ణారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి బంటు మల్లి నరసింహ, మూడు మండలాల యానిమేటర్లు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం




**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వసుధ ఆధ్వర్యంలో కళాశాల గణితశాస్త్ర విభాగం వారు జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అపర గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా ప్రపంచానికి ఆయన చేసిన కృషి ని తెలియపరుస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించారు. కాగా ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు క్విజ్, పోస్టర్ ప్రెజెంటేషన్ పోటీలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో డైట్ కళాశాల, ఏ.పీ.టి.డబ్ల్యు విద్యార్థులు పాల్గొన్నారు. గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ హబ్‌గా రాజమహేంద్రవరం

**– శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు**
**– రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డితో కలిసి స్పోర్ట్స్ కాంప్లెక్స్ పరిశీలన**
**– క్రీడానిలయంగా తీర్చిదిద్దడమే ధ్యేయం**
**– క్రీడారంగానికి పూర్వవైభవం : రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు**



**రాజమండ్రి, మేజర్ న్యూస్ :** రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు సహకారంతో రాజమహేంద్రవరాన్ని క్రీడాహబ్‌గా తీర్చిదిద్దుతామని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. రాజమహేంద్రవరంలోని మున్సిపల్ కార్పొరేషన్, శాప్ నిధులతో నిర్మిస్తున్న స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డితో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ కాంప్లెక్సులో జరుగుతున్న పనులను పరిశీలించారు. తొలుత ఎమ్మెల్యే ఆదిరెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో నిర్వీర్యమైన క్రీడారంగానికి కూటమి ప్రభుత్వం రాకతో పూర్వవైభవం సంతరించుకుందన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం చేపట్టలేని క్రీడాభివృద్ధిని కూటమి ప్రభుత్వం ఆరు నెలల్లోనే చేసిందని, రెండు నెలల్లోనే శాప్ ఛైర్మన్ రవినాయుడు చేసి చూపించారన్నారు. అలాగే రెండేళ్లుగా అసంపూర్తిగా నిలిచిపోయిన స్పోర్ట్స్ హాలు పనులను 2నెలల్లోనే పూర్తిచేసే విధంగా స్పోర్ట్స్ అథారిటీ తీసుకుంటున్న శ్రద్ధ అభినందనీయమన్నారు. గతంలో శాప్ సహకారంతో నిర్మించిన ఆర్ఎంసీ బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియంలో సౌత్ ఇండియా జోన్ పోటీలు నిర్వహిస్తున్న ఘనత రాజమండ్రికి దక్కిందన్నారు. కష్టానికి, నిబద్ధతకు గుర్తింపు లభించిందంటే దానికి రవినాయుడే నిదర్శనమని, తనకిచ్చిన పదవిని బాధ్యతగా తీసుకుని కేంద్రప్రభుత్వంతో కూడా చర్చలు జరిపి ఏపీ క్రీడారంగాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు.

**– నేషనల్ గేమ్స్ నిర్వహణే ధ్యేయం..**

రాజమండ్రిని క్రీడాహబ్‌గా తీర్చిదిద్దడమే ధ్యేయమని, రాజమండ్రిలో నిర్మిస్తున్న స్పోర్ట్స్ కాంప్లెక్సు ఉభయగోదావరి జిల్లాల క్రీడాకారులకు ప్రయోజనకరంగా ఉంటుందని శాప్ ఛైర్మన్ రవినాయుడు పేర్కొన్నారు. రూ.58.50కోట్లతో రాజమహేంద్రవరంలో మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంలు, స్పోర్ట్స్ కాంప్లెక్సులు, స్పోర్ట్స్ ఎరీనాల నిర్మాణాలకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మున్సిపాలిటీ, ఎమ్మెల్యే, శాప్‌లు సంయుక్తంగా రాజమండ్రిలో క్రీడారంగాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. నేషనల్ గేమ్స్ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, రాజమండ్రిలో సైతం నేషనల్ గేమ్స్ నిర్వహించేలా మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. ఆ దిశగా దేశంలోనే ఏపీలో అత్యుత్తమ స్పోర్ట్స్ పాలసీని రూపొందించామని, అనేక క్రీడాసంస్కరణలు తీసుకొచ్చామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీఎస్డీఓ శేషగిరి రావు, టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ జానకిరామయ్య, కాశీ నవీన్‌కుమార్, సలాది ఆనంద్, రాయుడు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మన్యంలో నేటికి డోలీ మోతలు

**– సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు**




**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర డిప్యూటీ సిఎం మన్యం ప్రాంతాలలో పర్యటించి వారి సమస్యల పరిష్కారం కోసం నెలకు ఒక రోజు మన్యం వెళ్ళి ఉంటానని డోలీలు లేని ఆరోగ్య సంరక్షణకు చర్యలు తీసుకుంటానని ప్రకటించారని, ఇది మంచి పరిణామమేనని, నేటికి మన్యంలో డోలీ మోతలు కొనసాగుతున్నాయని, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. కాకినాడ జిల్లా 24వ సిపియం మహాసభలకు ముఖ్య అతిధిగా ఆయన విచ్చేసారు. ఈ సందర్భంగా ఆదివారం పెద్దాపురంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగు నెలల క్రితం రాష్ట్ర ముఖ్యమంత్రి డోలీ మోతలపై చర్యలు తీసుకుంటానని ప్రకటించారని, నేటికి ఇసుమంత అయినా కదలలేదని, డిప్యూటీ సిఎం పర్యటిస్తున్నా ముందు రోజు కూడా డోలీ మోత జరిగినట్లు మీడియాలో కథనాలు వచ్చాయని, అక్కడ డోలీ మోతలు నిత్యకృత్యమయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. వైద్యం, విద్య, హక్కులతో పాటు ఆదివాసీలకు కీలకమైన భూ సమస్యను పవన్ కళ్యాణ్ విస్మరించారన్నారు. పవన్ కళ్యాణ్ ఇటీవల కాలంలో సనాతన ధర్మం కోసం మాట్లాడుతున్నారని, సనాతన కాలం నుంచి అటవీ భూములపైన ఆదివాసీలకు హక్కు ఉందన్నారు. అటవి సంపద, మైనింగ్ సంపద కాజేయడానికి కార్పొరేట్ వ్యవస్థలు కాజేయడానికి పెద్ద హైవేను నిర్మిస్తున్నారని, పోడు భూములపైన పట్టా హక్కులు, కాఫీ తోటలపై ఆదాయం పెరుగుదల, మైనింగ్ ద్వారా వచ్చే ఆదాయం తమకే దక్కాలని ఆదివాసీలు కోరుకుంటున్నారన్నారు. నేటికి వారిని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచి, వారి అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని, అక్కడ ఉన్న సంపదను కార్పోరేట్‌లకు, ఆదానీలకు కట్టబెట్టే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ అక్కడకు వెళ్ళి, హైడల్ స్టోరేజ్‌ల కోసం గాని, భూ చట్టాల పరిరక్షణ కోసం గాని మాట్లాడలేదని, నిజంగా సనాతన ధర్మం రక్షించాలనుకుంటే సనాతన కాలం నుంచి హక్కు ఉన్న పోడు భూములకు పట్టాలు ఇస్తారా, లేదా, వాటిని రక్షిస్తారా అని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్‌ను శ్రీనివాసరావు ఈ సందర్భంగా ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో తప్పుడు విద్యుత్ ఒప్పందంను ఎందుకు రద్దు చేయడం లేదో స్పష్టం చేయాలన్నారు. ఇప్పటికే ప్రజలపై 16వేల కోట్లు విద్యుత్ భారం వేసి మరోసారి భారాలు మోపేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కాకినాడ సెజ్‌లో సుమారు 650 ఎకరాల ప్రభుత్వ భూమి నేటికి ఖాళీగా ఉందని, వాటిలో పరిశ్రమలు పెట్టవచ్చుని, అటువంటి చర్యలు ప్రభుత్వం ఎందుకు చేపట్టడం లేదని ప్రశ్నించారు. అన్నవరం వద్ద విమానాశ్రయానికి మూడు పంటలు పండే భూములను రైతులవద్ద నుంచి తీసుకునే ప్రయత్నాలు చేస్తున్నారని, అటువంటి ప్రయత్నాలు విరమించుకోవాలని, పంటలు పండని, సాల్ట్ భూములలో ఎయిర్‌పోర్ట్ నిర్మించాలన్నారు. రైతులకు అభివృద్ధి, నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు వచ్చే విధంగా పరిశ్రమలు తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. టోల్ గేట్లపై టోల్ చార్జిల బాదుడుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందని, వీటిని ప్రభుత్వం తక్షణం నిలుపుదల చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్, పెద్దాపురం మండల కన్వీనర్ డి.క్రాంతికుమార్, మండల నాయకులు నీలపాల సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## సరికొత్త ప్రేమ కథతో... "పిఠాపురంలో అలా మొదలైంది"



**– చంద్ర మహేష్ దర్శకత్వంలో శరవేగంగా చిత్ర నిర్మాణం**


**పిఠాపురం, మేజర్ న్యూస్ :** సూపర్ హిట్ చిత్రాలకు మారుపేరుగా మారిన దర్శకుడు చంద్ర మహేష్ దర్శకత్వంలో... మహేష్ చంద్ర సినిమా టీం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న చిత్రం "పిఠాపురంలో అలా మొదలైంది" ముహూర్తపు సన్నివేశాన్ని పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు)లు నటకిరీటి డాక్టర్ రాజేంద్రప్రసాద్ పై క్లాప్ కొట్టి ప్రారంభించిన విషయం తెలిసిందే. చిత్ర నిర్మాణం ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు శరవేగంగా పిఠాపురంలోని పలు ప్రాంతాల్లో చిత్ర నిర్మాణం జరుగుతుంది. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు చంద్ర మహేష్ మాట్లాడుతూ... గోదావరి జిల్లా ప్రాంతానికి చెందిన తాను ఎన్నో వరుస విజయవంతమైన సినిమాలు నిర్వహించడం జరిగిందని, ప్రస్తుతం సరికొత్త ప్రేమ కథతో నిర్మించబోతున్న చిత్రం నిర్విరామంగా పిఠాపురం నియోజవర్గంలో పలు ప్రాంతాల్లో చిత్రీకరించడం జరుగుతుందన్నారు. ముఖ్య తారాగణంపై చిత్రీకరించే సన్నివేశాలని స్థానిక బాదం మాధవరావు (బి.ఎం.ఆర్) హై స్కూల్‌లో చిత్రీకరించడం జరిగిందన్నారు.

## హెూంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలకు నిరసన వ్యక్తం చేసిన బిఎస్పి శ్రేణులు



**పెరవలి, మేజర్ న్యూస్ :** కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాజ్యసభలో రాజ్యాంగంపై జరిగిన చర్చలో బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత మైన వ్యాఖ్యలు చేయడానికి నిరసిస్తూ బహుజన్ సమాజ్ పార్టీ నిడదవోలు నియోజకవర్గ శాఖ పెరవల్లి మండల తాసిల్దార్‌కి వినతి పత్రము మరియు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించినారు. అమిత్ షా బేషరతుగా అంబేద్కర్ కి క్షమాపణలు చెప్పాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమిత్ షాను మంత్రివర్గం నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గుమ్మాపు చిత్రసెన్ నియోజకవర్గ కన్వీనర్ వెన్నపు సుధాకర్, భయ్యే మునేంద్ర, ఏలూరు అశోక్ కుమార్, చిర్రా రాజు, చల్లబత్తుల సత్యానందం, బద్దా జాన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## కానూరు పీహెచ్సీలో ఎన్సిడి ఆర్బిఎస్కే సర్వే



**పెరవలి, మేజర్ న్యూస్ :** కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఎన్సిడి ఆర్బిఎస్కె సర్వే లో భాగంగా డిసెంబర్ 21వ తేదీ శనివారం ప్రతీ గృహమునకు వైద్యాధికారి డాక్టర్ కే. హేమరాజు మరియు వైద్య సిబ్బంది కానూరు గ్రామంలో గృహాలు సందర్శించి వారికి కాన్సర్ మరియు దీర్ఘకాళిక వ్యాధులు ఉన్న వారిని గుర్తించి వారికీ రక్త పరీక్షలు చేసి వారికీ అవగాహన కలిగించి మందులు ఇచ్చి తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేసినారు.మరియు ఆర్బి ఎస్ కే స్కూల్ హెల్త్ లో భాగంగా వైద్యాధికారి పి. తేజశ్రీ మరియు వైద్య సిబ్బంది గ్రామంలో ఉన్న స్కూల్స్ కు వెళ్లి పిల్లలు ఆరోగ్యం రొంప, దగ్గు, జ్వరాలు మరియు గజ్జి, తామర వంటి అంటు వ్యాధులు గూర్చి అడిగి తెలుసుకొని వారికీ రక్త పరీక్షలు చేసి రక్తహీనత బరువు తక్కువ ఉన్నవారిని గుర్తించి వారికీ మందులు పంపిణి చేసినారు. ముఖ్యముగా బాలికలకు వ్యక్తిగత శుభ్రత మరియు నెలసరి వచ్చినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు అవగాహన కలిగించినారు ప్రతీ ఒక్క పిల్లలు తగిన ఆహారం వ్యాయామం చేయాలి అని తద్వారా మంచి ఆరోగ్యం ఉంటుంది అని తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ పి. తేజశ్రీ, డాక్టర్ కె. హేమరాజు మరియు సూపర్వయిజెర్స్, వైద్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

## ఏపీ గురుకుల పాఠశాలలో ఘనంగా శ్రీనివాస్ రామానుజన్ జయంతి



రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : రాజవొమ్మంగి ఏపీ గురుకుల పాఠశాలలో గణిత మేధావి శ్రీనివాస్ రామానుజన్ జయంతిని ఉపాధ్యాయులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. రామానుజన్ చిత్రపటానికి పూలమాల్లు వేసి ఘననివాళ్ళుఅర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ గణిత శాస్త్రానికి రామానుజన్ చేసిన సేవలు చిరస్మరనీయ మన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రతి విద్యార్థి గణిత శాస్త్రం పట్ల భయాన్ని వీడి ఆసక్తిని పెంపొందించుకొని భవిష్యత్తులో వచ్చే సవాళ్లను జీవితాన్ని సుస్థిరం చేసుకోవాలి అన్నారు. నేటి విద్యార్థులు ఉపాధ్యాయులు మార్గదర్శకాలను వినియోగించుకొని జీవితంలో గొప్పగా ఎదగాలి అన్నారు. గణిత శాస్త్ర పితామహుడుశ్రీనివాస్ రామానుజన్ జయంతిని జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. అనంతరం గణితంలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు.



## గోదావరిలో గుర్తు తెలియని మృతదేహం...

ధవళేశ్వరం,మేజర్‌న్యూస్ : ఈరోజు ఉదయం బోటు ఆఫీస్ వీధిలో పద్మావతి ఘాటువద్ద గోదావరిలో ఒకగుర్తుతెలియని మగ వ్యక్తి శవం,సుమారుగా 50-55 సంవత్సరాల వయసు కలిగి ఉన్నట్లుగా గుర్తించడం జరిగింది.

కావునపై వ్యక్తి సమాచారం తెలిసిన యెడల ధవళేశ్వరం పోలీస్ వారికి సమాచారం అందించగలరు.సిఐ -9440796586

# ఘనంగా జాతీయ వినియోగదారుల దినోత్సవం

-విద్యార్థి దశనుండే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి
-వినియోగదారుల రక్షణకు పటిష్ట ప్రణాళిక అమలు
-జిల్లా వినియోగదారుల పరిష్కార కమిషన్ అధ్యక్షులు జెవిఎస్వి ప్రసాద్
-కన్జ్యూమర్స్ యాక్టివిస్ట్‌లకు ఘనంగా సన్మానం

పెరవలి,మేజర్‌న్యూస్ : వ్యక్తుల హక్కుల పరిరక్షణ కోసం వినియోగ దారుల రక్షణ చట్టం రూపొందించబడిందని, వినియోగ దారుడు కొన్న వస్తువు నాణ్యత నిర్దేశించబడిన శ్రేణి కంటే తక్కువగా ఉంటే, దానివలన కలిగే ఆర్థిక, ఇతర నష్టాలను ఆ వస్తువును తయారుచేసిన సంస్థ భరించాల్సి వుంటుందని ప్రతిఒక్కరూ వినియోగదారులు చట్టంపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా వినియోగదారుల పరిష్కార కమిషన్ అధ్యక్షులు జెవిఎస్వి ప్రసాద్ పేర్కొన్నారు. డిసెంబర్ 21వ తేదీ శనివారం రాజమండ్రి ఆర్ట్స్ కళాశాలలోని డా.బిఆర్ అంబెడ్కర్ కాన్ఫరెన్స్ హాల్‌లో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని జిల్లా వినియోగదారుల వ్యవహారాలు, ఆహార పౌర సరఫరాల శాఖ మరియు డిసిపిసి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వినియోగదారుల పరిష్కార కమిషన్ అధ్యక్షులు జెవిఎస్వి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల చట్టాలు పై ప్రతీఒక్కరు అవగాహన కలిగివుండాలన్నారు. ఇతరులను చైతన్య పరిచేవిధంగా విద్యార్థులు ఉండాలని సూచించారు. అత్యుత్తమ కోచింగ్ పేరుతో అమాయక తల్లిదండ్రులను మరియు విద్యార్థులను మోసం చేసే కోచింగ్ సెంటర్ల ఆగడాలను అరికట్టి విద్యార్థుల ప్రయోజనాలను కాపాడడానికి కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ కోచింగ్ సెంటర్లకు మార్గదర్శకాలు జారీచేసిందన్నారు. ఫీజులు, కోర్సులకు సంబంధించి అబద్ధాలు చెప్పకూడదన్నారు. కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు అనుచిత వ్యాపార విధానాలు అనుసరిస్తు తప్పుదోవ పట్టించే ఎలాంటి ప్రకటనలనూ ఇవ్వకూడదన్నారు. వినియోగదారుల ప్రయోజనాలను పరిక్షిం చేందుకు 6 హక్కులు గల చట్టాన్ని ప్రభుత్వం రూపొందించిందన్నారు. .భద్రతహక్కు, ఎంచుకునే హక్కు, సమాచార హక్కు, అభిప్రాయాన్ని వ్యక్తం చేసే హక్కు, ఫిర్యాదుల పరిష్కారం హక్కు వినియోగదారుల ఎడ్యుకేషన్ హక్కుగా ఉన్నాయన్నారు. వినియోగదారులు కొనుగోలు చేసే ఉత్పత్తి పైన తప్పనిసహిగా ఐఎస్ఐ, ఐఎస్ఓ సర్టిఫైడ్ ఉండేవిధంగా చూడాలన్నారు. ఆహారం మరియు మెడిసిన్ విషయంలో గడువు తేదీ తప్పక చూసుకోవాలన్నారు. ఈ సభకు అధ్యక్షత వహించిన డిసిపిసి మరియు రాష్ట్ర విజిలెన్స్ కమిటీ సభ్యులు గొట్టిముక్కల అనంతరావు మాట్లాడుతూ వినియోగ దారులు ఉచిత ఆఫర్ ఉందని కొనుగోలు సమయంలో నాణ్యత పరిమాణంలో రాజీ పడవద్దు అన్నారు. ఒకటి కొంటే మరొకటి ఉచితం పేరుతో కూడా ధరను పెంచి మోసం చేయడాన్ని వినియోగదారులు గమనించాలన్నారు. జిల్లా పౌర సరఫరాల అధికారి కెవి ఎస్ఎం ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ వినియోగదారుల రక్షణ చట్టంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. వినియోగదారులు ప్రతి ఒక్కరు డిజిటల్ పేమెంట్ లపై అవగాహన కలిగి ఉండాలన్నారు.





ప్రభుత్వం వారు ఈ ఏడాది "వినియోగదారు న్యాయపాలనకు వర్చువల్ విచారణ మరియు డిజిటల్ సౌలభ్యం" అనే తీమ్ ఇవ్వడం జరిగిందన్నారు. వినియోదారుల రక్షణ అవగాహన చట్టం పై ముందుగా నిర్వహించిన వ్యాసరచన మరియు వాక్తృత్వ పోటీలలో గెలుపొందిన విజేతలయిన కళాశాల, పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు నగదు బహుమతులు, సర్టిఫికెట్లు ముఖ్య అతిథులు చేతులమీదుగా అందించారు.

అనంతరం అతిధులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ కెవి ఎస్ఎం ప్రసాద్, అడిషనల్ ఎస్పీ ఏవి సుబ్బారాజు, లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ కే శామ్యూల్ రాజు,విని యోగదారుల కమీషన్ సభ్యులు ఎన్. సుష్మ,ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్కె.రామచంద్రరావు, ఏపీఎస్ఆర్టీసీ రాజమండ్రి డిపో మేనేజర్ సబ్బం, వాణిజ్య పన్నుల అసిస్టెంట్ కమిషనర్ సత్య కుమార్, డీఈఓ కే వాసుదేవరావు, డివి ఈవో జెవివిసుబ్రహ్మణ్యం, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ పీవీవిడి సాయికుమార్, ఫుడ్ ఇన్స్పెక్టర్ సుప్రియ ,డిసిపిసి సభ్యులు, వశిష్ట వినియోగదారుల సంఘం పెరవలి మండలం కన్వీనర్ సలాది ఉదయభాస్కరరావు, తూర్పుగోదావరి జిల్లాలోని ఇతర కన్జ్యూమర్స్ సంఘాల ప్రతినిధులు వివిధ కళాశాలల హై స్కూల్స్ అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంటుకు డిగ్రీ విద్యార్థులు




రంపచోడవరం, మేజర్ న్యూస్ : రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వ్యాయామ విభాగం నుంచి ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఇంటర్ కాలేజీయేట్ ఖో-ఖో మెన్ టోర్నమెంట్లో భాగంగా 3వ బహుమతి కైవశం చేసుకున్నారు. టి.రవికుమార్ 3వ సంవత్సరం విద్యార్థి ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఖో-ఖో మెన్ టీమ్‌లో స్థానం సంపాదించాడు. యూనివర్సిటీ టీమ్ సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ తమిళనాడు, తిరువూరు, చెన్నై లో డిసెంబర్ 26 నుండి 30 వరకు ఈ టీమ్ ఆడనుంది. అలాగే ఆదికవి నన్నయ యూనివర్సిటీ మహిళా వాలీబాల్ టీమ్‌కి డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థిని ఎల్.జ్యోతిలక్ష్మి ఎంపికైయ్యారు. ఈ టీమ్ జనవరి 7 నుండి 11 వరకు జెప్పియార్ యూనివర్సిటీ, చెన్నైలో ఆడనుంది. ఈ రెండు ఆటలు సి.ఆర్.రెడ్డి కాలేజ్, ఏలూరులో నిర్వహించడం జరిగింది. క్రీడల్లో ప్రతిభ కనపరిచిన వారిని ప్రిన్సిపాల్ డా.కె.వసుధ, వైస్ ప్రిన్సిపాల్ డి. రవి కుమార్, సీనియర్ అధ్యాపకులు యస్.ఆర్.బి. చక్రవర్తి, ఫిజికల్ డైరెక్టర్ కె.ప్రభాకర్ రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది వివిధ ఆటల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థినీవిద్యార్థులను అభినందించారు.

## వీరులమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలకు రాట మంచి చేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి. సంక్రాంతి సంబరాలకు శ్రీకారం

- గ్రామ దేవతల ఉత్సవాలు రాజకీయాలకు అతీతంగా జరగాలి ఎమ్మెల్యే నల్లమిల్లి



అనపర్తి,మేజర్‌న్యూస్ : అనపర్తి గ్రామదేవత శ్రీ వీరులమ్మ అమ్మవారి జాతర తీర్థ మహోత్సవములు సంక్రాంతి మూడు రోజులు ఎంతో ఘనంగా ఎంతో వైభవంగా నిర్వహిస్తారు. ఈ సంబరానికి పక్క రాష్ట్రం నుండి కూడా భక్తులు తరలివస్తారు. అంతటి మహోత్కరమైన వీరుళ్ళమ్మ అమ్మవారి జాతరకు ఆదివారం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా రాట మంచి జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామదేవతల ఉత్సవాలు రాజకీయాలకు అతీతంగా జరగాలని, ప్రజలందరూ కులమతాలకు అతీతంగా కలిసికట్టుగా నడవాలని ఉద్దేశంతో ప్రజలందరి మధ్య వైరుధ్యాలను రూపుమాపాలని ఉద్దేశంతో నాడు పూర్వికులు గ్రామదేవతల ఉత్సవాలు ఏర్పాటు చేయడం జరిగిందని , గ్రామదేవతల ఆలయాల ధర్మాలయంలోనికి ప్రవేశించి గ్రామ దేవతలను భక్తిశ్రద్ధలతో పూజించుకునే అవకాశం మనకు కల్పించాలని అన్నారు. అయితే గత ఐదు సంవత్సరములు అనపర్తి గ్రామంలోని వీరులమ్మ తల్లి, బాపనమ్మ తల్లి ఉత్సవాల నిర్వహణ కమిటీ రాజకీయాలను తలపించే విధంగా వ్యవహరించిందని, ఒక వ్యక్తి ఆరాధన, ఒక పార్టీ ఆరాధనకు ప్రధాని ఇవ్వడం జరిగిందని ఇటువంటి వ్యవహారములు క్షమించరాని అన్నారు. గ్రామ దేవత ఆలయం కానీ, గ్రామ దేవత ఉత్సవాలుగాని అందరికీ సంబందించినమని అలాకాకుండా కొంతమందిని పిలవడం, మరి కొంతమందిని రానివ్వకుండా ఆంక్షలు పెట్టడం చాలా దారుణమైన చర్య అని అన్నారు. గతంలో ఉత్సవం పేరుతో దోపిడీ జరిగిందని ఆ విషయమై గతంలో మేం ప్రశ్నించడం కూడా జరిగిందని అన్నారు. గ్రామదేవత ఆలయ నిర్మాణ వ్యాయం, జాతర ఖర్చులు, మూలధనం తదితర అంశాలపై సంపూర్ణంగా చర్చించడం జరిగిందని అన్నారు. ప్రజలకు భారము లేకుండా ప్రజలందరూ సంతోషంగా జాతర మహోత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తరించాలని అందుకు ఆలయ కమిటీ ముందుకు రావడం జరిగిందని అన్నారు. గ్రామదేవతఉత్సవాలు రాజకీయాలకతీతంగా కులమతాలకు అతీతంగా నిర్వహించాలని అటువంటి ఉత్సవాలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల సహాయ శాఖలు అందిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు.

## ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాలలో ఘనంగా రామానుజన్ జన్మదిన వేడుకలు







కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా గణితశాస్త్ర ఉత్సవాలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు. ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాలలో గణితశాస్త్ర విభాగంలో ఉత్సవాలు ఘనంగా జరిగాయి. విధ్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. క్విజ్, పోస్టర్ ప్రజంటేషన్, ఎలక్యూషన్ పోటీలలో విద్యార్థులు తమదైన ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు మాట్లాడుతూ వేద గణితశాస్త్ర వేత్తలను గుర్తుకుతెచ్చారు. రామానుజన్ ఆర్యభట్ట వంటి ప్రముఖులు గణితశాస్త్ర చరిత్రలో ఎప్పటికి నిలిచిఉంటారని అన్నారు. నేటి విధ్యార్థులు డిగ్రీ తర్వాత విశ్వవిద్యాలయాలలో గణితశాస్త్ర విభాగంలో అధ్యయనం చేయుట వలన పెద్ద సంఖ్యలో అవకాశాలు వస్తాయని అన్నారు. ముఖ్యఅతిధిగా విచ్చేసిన వి.యస్.లక్ష్మి మహిళ డిగ్రీ కళాశాల మేదమేటిక్స్ మరియు స్టాటిస్టిక్స్ డిపార్ట్‌మెంట్ హెచ్.ఓ.డి.ఇ.శ్రీనివాస్ మాట్లాడుతూ గణిత శాస్త్రం అనగానే భారతదేశంలో గుర్తుకు వచ్చే పేరు శ్రీనివాసు రామానుజన్, అతని జన్మదినమై డిసెంబర్ 22ను అతను గణితానికి చేసిన సేవలకు గుర్తుగా మనం జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటున్నాము. గణితం ఉపయోగించకుండా ఒక్క క్షణం ముందుకు సాగలేమంటే అతిశయోక్తి కాదేమో, గణితం అంతగా మానవ జివితంలో పెనవేసుకుంది అని చెప్పారు. ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ విధ్యార్థులు గణితశాస్త్ర పరిశోధకులుగా తయారుకావాలని, నూతన అవిష్కరణల దిశగా యువత పయనించాలని, గణితశాస్త్రంపై పట్టు ఉన్నట్లుయితే ప్రస్తుత పోటి పరీక్షలలో సులభంగా విజయాన్ని సాదించగలరని అన్నారు. ఈ సందర్భంగా పోటీలలో గెలుపోందిన విద్యార్థులకు ముఖ్య అతిధి చేతుల మీదుగా జ్ఞాపికలు అందజేసారు. ఈకార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్ మరియు గణితశాస్త్ర శాఖాధిపతి బి.టి.భ్రమరాంభిక, అధ్యాపకులు గౌరిశంఖర్, ఇతర గణితశాస్త్ర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పూజరపాలెం దారిమార్గంలో కాలువకు గండి

- ఈతకోటలో పంట పొలాలకు వెళ్లే దారిలో సరైన రోడ్డు మార్గం లేక ప్రజల అవస్థలు
- పలుమార్లు ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా కానరాని ఫలితం





రావులపాలెం, మేజర్ న్యూస్ : మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలో పాత సెంటర్ సమీపంలోని గోరింకల కాలువ డ్రైన్ మీదుగా పంట పొలాలకు వెళ్లే పూజరపాలెం దారి మార్గంలో కాలువకు గండి పడిపోవడంతో రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజు నిత్యం ఇదే మార్గంలో రైతులు, కూలీలు పంట పొలాలకు వెళ్తుంటారు. అయితే ఈ మార్గం ఇటీవల గండి పడడంతో రాకపోకలకు చాలా తీవ్ర ఇబ్బందులు అవస్థలుపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన యువకుడు రైతుబిడ్డ జనిపిరెడ్డి మణికంఠ పలువురు రైతులు కొత్తపేట నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, శ్రీ మురళీకృష్ణ సంస్థల అధినేత వంటిపల్లి పాపారావు దృష్టికి ఈ సమస్యలను తీసుకెళ్ళడంతో రైతులు ఎదుర్కొంటున్న ఆ సమస్యను దృష్టిలో పెట్టుకుని పాపారావు జేసీబితో తాత్కాలిక దారి మార్గాన్ని ఏర్పాటు చేయించారు. రైతులు కాకులపూడి నాగేశ్వరరావు, కడలి నరసింహమూర్తి, జనిపి రెడ్డి మణికంఠ, తిరుమలశెట్టి సత్యనారాయణ, పోనుగుపాటి పెదనాగయ్య, కరాటి గోపాలకృష్ణ, మహిళలు, పలువురు రైతులు మాట్లాడుతూ నిత్యం ఉపాధి కోసం వ్యవసాయ పనుల నిమిత్తం పంట పొలాలకు పనికివస్తున్నామని వ్యవసాయం చేసుకోవడానికి పొలం వెళ్తామని ఇటు నడవాలంటే గండి పడి, మార్గం లేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని, గండి పడడంతో ప్రక్క నుండి కొబ్బరిచెట్లును ఏర్పాటు చేసుకుని ఇబ్బందులు పడుతూ కొబ్బరిచెట్లు మీదుగా నడుచుకుంటూ వ్యవసాయం చేసుకోవడానికి, కూలీపనుల చేసుకోవడానికి వెళ్తున్నామన్నారు. దారిపోడువునా రోడ్డు మార్గం సరిలేకపోవడంతో అవస్థలు పడుతున్నామని, చినుకులు పడితే రోడ్డు మార్గంమంతా బురదమయంగా అద్వానంగా ఉంటుందన్నారు. దీంతో పొలాలకు వెళ్లేందుకు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని వాపోయారు. పలుమార్లు ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందని, పంచాయతీలో జరిగిన గ్రామ సభలో కూడా ఈ సమస్య కొరకు విన్నవించుకున్నామని ఇకనైనా ఈ ప్రభుత్వం మా రైతులకు రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

## అమిత్‌షాను పదవి నుండి తొలగించాలి


- కాంగ్రెస్, ప్రజా సంఘాల నాయకుల డిమాండ్



పిఠాపురం, మేజర్ న్యూస్ : అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను పదవి నుండి తొలగించాలని కాంగ్రెస్ మరియు ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గత నాలుగు రోజుల క్రితం పార్లమెంట్లో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా బాబా సాహెబ్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ...పిఠాపురం స్థానిక ఇందిరా నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత, ప్రజా సంఘాలు, కాంగ్రెస్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మొయ్యటి, సూర్యనారాయణరావు అధ్యక్షన జరిగిన నిరసన కార్యక్రమంలో... కాకినాడ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాదేపల్లి సత్యానందరావు, ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అమిత్ షా బహిరంగ క్షమాపణలు చెప్పాలని, ఆయనను పదవి నుండి తొలగించాలంటూ నినాదాలు చేశారు. అనంతరం నాయకులు మీడియాతో మాట్లాడుతూ... ప్రపంచ దేశాలు అంబేద్కర్ ని కొలుస్తుంటే... అమిత్ షా పార్లమెంట్లో అంబేద్కర్ ని కించపరుస్తూ మాట్లాడడం సమంజసం కాదని, తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని, అమిత్ షాను పార్టీ నుండి తొలగించాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి పార్టీ సభ్యత్వం కూడా రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

అదే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించి... అమిత్ షా పై కఠినమైన చర్యలు చేపట్టాలని కేంద్రా నికి లేఖ రాయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో... దళిత బహుజన పార్టీ కాకినాడ జిల్లా ఇంచార్జ్ రజాల నాగేశ్వరరావు, ఎంజెపెట్రిక్,గంట సత్యనారాయణ, వానపల్లి వాసు, భద్ర రావు, ఎం. ప్రసాద్, సాకా, రామకృష్ణ, సీకోటి అప్పన్న తదితరులు పాల్గొన్నారు.


## జగ్గంపేటలో రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌కి ఘన స్వాగతం పలికిన తుమ్మలపల్లి రమేష్



జగ్గంపేట,మేజర్‌న్యూస్ : కూటమి రాజ్యసభ సభ్యులు సానా సతీష్‌కి జగ్గంపేట కృష్ణవేణి సెంటర్లో స్వాగతం పలికి పూలమాలవేసి బొకె అందించిన జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ మరియు జనసేన నాయకులు కార్యకర్తలు రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేసి తొలిసారి సతీష్ సొంత జిల్లా అయినా కాకినాడ జిల్లాకు భారీర్యాలీగా రాజమండ్రి ఎయిర్‌పోర్ట్ నుండి వస్తున్నటువంటి సానా సతీష్‌కి కృష్ణవేణి సెంటర్ జాతీయ రహదారిపై తుమ్మలపల్లి రమేష్ మరియు కూటమి నాయకులు జగ్గంపేటలో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి నాయకులు భారీగా హాజరయ్యారు.

## క్రీస్తును పోలి నడుచుకోవాలి

- గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ



రావులపాలెం,మేజర్‌న్యూస్ : మానవుని కొరకు దేవుడు తన్ను తాను తగ్గించుకొనే భూమి మీదకు మనుష్యుని రూపేణా బాలునిగా జన్మించినరోజు క్రిస్టమస్ అని అది ఈరోజు ఇంత ఘనంగా జరగడం చాల సంతోషం అని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. శనివారం మండల పరిధిలోని ఈతకోట గ్రామం లో ఒలీవల చర్చి ఆవరణలో పాస్టర్ రెవరెండ్ పమ్మి అమృతరావు ఆధ్యక్షతన జరిగిన క్రిస్టమస్ వేడుకల్లో ఈయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేవుడు మానవుల పాపాలు నిమిత్తం మార్పు కొరకు అనేక సార్లు కొంతమంది ప్రవక్తలను పంపినప్పటికీ ప్రజలు మార్పు చెందనప్పటికీ వారిని నమ్మలేదని చివరకు సాక్షాత్తు దేవుడే తన్ను తాను రిక్తునిగా చేసుకుని భూమి మీదకు మానవ రూపేణా జన్మించిన రోజు క్రిస్టమస్ పండుగా ఏర్పడింది అని అప్పుడు కూడా యూదులు నమ్మలేదని, కానీ క్రిస్తు జన్మించిన తరువాత జరిగిన అద్భుతాలు, క్రియలు చూసి క్రమేపి మార్పు మొదలై ప్రజలు పాపం చేయకుండా భయభక్తులతో జీవిస్తున్నారని అయన బైబిల్‌లోని వాక్యాలు చెప్పి అటువలె మీరు నడుచుకోవాలని భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. తదుపరి పాస్టర్ రెవరెండ్ అమృతరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే సత్యనారాయణ చిన్నతనం మారుమూల లంక గ్రామాల్లో పుట్టి, విద్యను అభ్యసించి, తల్లిదండ్రులను పూజిస్తూ, భయము భక్తితో ఉండి, పోలీస్ శాఖలో ఉన్నతోద్యోగం చేస్తూ మంచి పేరు తెచ్చుకుని, రాజీనామా చేసి తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందడానికి ముఖ్య కారణం అయన ఉద్యోగంలో చేరిన నాటినుండి పేద ప్రజలకు, విద్యార్థులకు వృద్ధులకు అయన చేసిన సేవ అని, అందుకే ఆయన ఆదర్శప్రాయులు అని మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే సత్యనారాయణను దుశ్శాలువా పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గిడ్డి ఆనంద్, పాస్టర్ లూకా, సత్యానందం, మధుబాబు, బ్రదర్ శాంతికిరణ్, ప్రభుదాస్, కుంచె రాజు, సరగులా రవి కిరణ్, వెలిగొట్ల రాజు, సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు, ముగింపు అనంతరం వేలాదిగా వచ్చిన భక్తులకు విందు ఏర్పాటు చేసారు.

## మాలలను చైతన్య పరిచేందుకే పీవీ రావు మాల మహానాడు



- పివి రావు మాల మహానాడు రాష్ట్ర నాయకులు బత్తిన సామ్యూల్

పిఠాపురం, మేజర్ న్యూస్ : మాలలను చైతన్యపరిచేందుకే పీవీ రావు మాల మహానాడు స్థాపించారని బత్తిన సామ్యూల్ అన్నారు. మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ పి.వి రావు 19వ వర్ధంతి సందర్భంగా... పిఠాపురం భీమ్ నగర్ సమీపంలో ఉన్న పివి రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పివి రావు మాల మహానాడు రాష్ట్ర నాయకుడు బత్తిన శామ్యూల్ మాట్లాడుతూ... ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న మాలలను చైతన్యపరిచేందుకు పీవి రావు మాల మహానాడును స్థాపించారని కొనియాడారు. రాజ్యాంగ విరోధమైన ఎస్సీ వర్గీకరణ చట్టం చెల్లదని, 5 నవంబర్ 2004 న సుప్రీంకోర్టు ఐదుగురు సభ్యులతో కూడిన ధర్మసనం తీర్పు ఇవ్వడం ద్వారా రాజ్యాంగాన్ని కాపాడిన ఘనత పివి రావు కె దక్కుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో... బహుజన సమాజ్ పార్టీ పిఠాపురం నియోజకవర్గం ఇన్చార్జి ఖండవల్లి లోవరాజు, పివి రావు మాల మహానాడు జిల్లా నాయకులు కొంగు నూకరాజు, బత్తుల రాంజీ, వేలంగి వెంకటేశు, రోకల సూరిబాబు, ఉలవల భూషణం, ఇ. చలపతి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
తూర్పుగోదావరి
సోమవారం,
23 డిసెంబర్ 2024


## మంత్రి రాంప్రసాద్ రెడ్డికి ఎమ్మెల్యే సత్యానందరావు ఘన స్వాగతం



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** తన పర్యటనలో భాగంగా తొలిసారిగా రావులపాలెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన రాష్ట్ర రవాణ ాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌కి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దుశ్శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి కార్యకర్తలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, కె.వి.సత్య నారాయణరెడ్డి, గుత్తుల రాంబాబు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గౌడ హెల్పేర్ & డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్‌కు ఘన సత్కారం



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ప్రముఖ సిద్ధాంతి చీమల కొండ ప్రసాద్ ఆధ్వర్యంలో అయోధ్య రామపురం శ్రీ సత్తెమ్మ తల్లి ఆలయం వద్ద ఆదివారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ హెల్పేర్ & డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా బడుగు శ్రీకాంత్ బాధ్యతలు తీసుకున్న సందర్భంగా అభినందన ఆత్మీయ సత్కారం సభ నిర్వహించారు.

# నన్నయలో క్రీడా నిర్మాణాలను పరిశీలించిన శాప్ చైర్మన్

**రాజానగరం, మేజర్‌న్యూస్ :** ఆదికవి నన్నయ యూనివర్సిటీలోని ఖేళో ఇండియా నిధులతో నిర్మిస్తున్న మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియం రూ. 4.50 కోట్లు, స్విమ్మింగ్ పూల్ రూ.3.80 కోట్లు పనులను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) చైర్మన్ అనిమిని రవి నాయుడు, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పరిశీలించారు. ఆదివారం యూనివర్సిటీకి విచ్చేసిన శాప్ చైర్మన్ రవి నాయుడు, ఎమ్మెల్యే బలరామకృష్ణ కు వీసీ ఆచార్య వై. శ్రీనివాసరావు పుష్పగుచ్ఛానందించి స్వాగతం పలికారు. యూనివర్సిటీ ప్రాగణంలో ఖేళో ఇండియా నిధులతో నిర్మిస్తున్న మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్ ను పరిశీలించారు. తాను వస్తున్నట్లు తెలిసిన కాంట్రాక్టర్ హాజర కాకపోవడంపై శాప్ చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 2022 మార్చిలో చేపట్టిన నిర్మాణాలు 2023 సెప్టెంబర్ నాటికి పూర్తి కావాల్సి ఉందని కానీ నేటికి పూర్తి కాకపోవడం దురదృష్టకరమన్నారు. కూటమి ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ క్రీడకుఅధిక ప్రాధన్యతని స్తున్నారని చెప్పారు. పాఠశాలల నుండి క్రీడలను ప్రోత్సహించేందుకు కార్యచరణలు రూపొందిస్తున్న నేపథ్యంలో విశ్వవిద్యాలయాల్లోని క్రీడా వనరులు మరింత పటిష్టంగా ఉండాలని పెర్కొన్నారు. దీనికి భిన్నంగా గత ప్రభుత్వ వైఖరి కారణంగా విశ్వవిద్యాలయాల్లో క్రీడా వసతులు లేకుండా పోయాయని అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని ఖేళో ఇండియా నిధులతో నిర్మిస్తున్న మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్ పనులను వేగవంతం చేసే విధంగా శాప్ ప్రతినిధులు, విశ్వవిద్యాలయ అధికారులు, ఇంజనీర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. తరువాత విశ్వవిద్యాలయ కేంద్ర పరిపాలన భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు మాట్లాడుతూ భారత జాతీయ పతాకాన్ని, ఆంధ్రప్రదేశ్ ఖ్యాతిని ప్రపంచ దేశాల్లో చాటిచెప్పాలని ఉద్దేశంలో రాష్ట్రం లోటు బడ్జెట్ లో క్రీడాలకు ప్రభుత్వం పెద్దపీత వేస్తుందన్నారు. విద్యాశాఖ మంత్రి మార్గదర్శకాల ప్రకారం పాఠశాలలో గ్రౌండ్ కచ్చితంగా ఉండాలని సూచించారన్నారు. నన్నయ యూనివర్సిటీలో జరగాల్సిన



పనులు అనుకున్న సమయానికి జరగలేదని, కాంట్రాక్టర్ ఉదాసీనంగా వ్యవహరిస్తూ పనులు జాప్యం చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వానికి క్రీడాకారుల భవిష్యత్ ఎంతో ముఖ్యమైనదని,దానికి తగినట్టుగా జవాబుదారి తనంగావ్యవహరిస్తున్నామన్నారు.

గతంలో విశ్వవిద్యాలయంపై ఎన్నో అభియోగాలు వచ్చినప్పటికి ప్రస్తుత వీసీ శ్రీనివాసరావు నాయకత్వంలో వాటిని సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నామన్నారు.పనుల నిర్మాణాలను పరిశీలించామని ఎట్టిపరిస్థితుల్లో 2025 మార్చి 31 నాటికి మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్ పూర్తి కావాలన్నారు. నన్నయ యూనివర్సిటీలో నేషనల్ గేమ్స్ నిర్వహించే స్థాయికి ఇక్కడ వసతులు సమకూర్చాలని ఆదేశించారు. ఆదేశించిన సమయానికి నాణ్యతగా నిర్మాణ పనులు పూర్తి కాకపోతే చర్యలు తీసుకుంటామని, కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్ట్ లో పెడతామని తెలిపారు. గతంలో 2016లో చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన క్రీడా వికాస కేంద్రాలు కనుమరుగు చేసారని, వాటిపై దృష్టి సారిస్తామన్నారు. నేషనల్ గేమ్స్ ప్రకటించామని రాష్ట్రంలోని క్రీడాకారులంతా దానికి సంసిద్ధంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు వచ్చాయని వాటిని పరిశీలించి ఆమోదించేందుకు ప్రయత్నిస్తామన్నారు.రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ ఖేళో ఇండియా నిధులతో నిర్మిస్తున్న నిర్మాణాలు సకాలంలో పూర్తి కాకపోవడంతో సిఎం, హెచ్.ఆర్.డి మంత్రుల దృష్టిలో ఉన్న అంశాన్ని పరిశీలించేందుకు శాప్ చైర్మన్ రవి నాయుడు విశ్వవిద్యాలయంలో పనులను పరిశీలించారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ లో 50 మీటర్ల స్విమ్మింగ్ పూల్ ఉందని మరల అటువంటి స్విమ్మింగ్ పూల్ రాజమహేంద్రవరం నన్నయ విశ్వవిద్యాలయంలో రావడం ఆనందకారమన్నారు. వీసీ శ్రీనివాసరావు నాయకత్వంలో విశ్వవిద్యాల యాన్ని క్రమబద్ధీకరిస్తున్నామన్నారు. మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులను ప్రతి రోజు మోనటరింగ్ చేయాలన్నారు. శాప్ చైర్మన్ ఆదేశించిన తేదీ లోపు నిర్మాణ పనులు పూర్తి చేసి, నాణ్యమైన నిర్మాణాలను అందించాలని, లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని చెప్పారు. విశ్వవిద్యాలయంలో రోజూ ఏవో క్రీడాపోటీలు జరుగుతున్నాయని, నిధులు విడుదల చేసిన భవనాలు పూర్తి చేసి ఇస్తే మరింత నాణ్యతగా పోటీలు నిర్వహించేందుకు వీలుంటుందన్నారు. నన్నయ విశ్వవిద్యాలయ ఖ్యాతి నన్నయ కంటే ఎక్కువగా వెళ్ళాలని ఆకాంకిస్తున్నామన్నారు. నన్నయ విశ్వవిద్యాలయంలో నేషనల్ స్పోర్ట్స్ జరిగేందుకు కృషి చేస్తామన్నారు.

వీసీ ఆచార్య వై. శ్రీనివాసరావు మాట్లాడుతూ శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ లు విశ్వవిద్యాలయాన్ని పరిశీలించడం విశ్వవిద్యాలయం అభివృద్ధిలో భాగమన్నారు. ఇటువంటి విజిట్స్, రివ్యూలు జరగడం ద్వారా అభివృద్ధి పారదర్శకంగా ఉంటుందన్నారు. అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్న నన్నయ విశ్వవిద్యాలయాన్ని మంచి నాయకులు మోనటరింగ్ చేయడం హర్షనీయమన్నారు. ఇటీవల కాలంలో విశ్వవిద్యాలయంలో రాజకీయ పరమైన ఒత్తిళ్లు లేకుండా చక్కని పరిపాలన అందించేందుకు అవకాశం దక్కిందన్నారు. ఈ పర్యటన లక్ష్యంతో నిర్మాణాలను పూర్తి చేసి విశ్వవిద్యాలయ అభివృద్ధి ఆకాంక్షిస్తూ జరిగిందన్నారు. శాప్ చైర్మన్ ఆదేశించిన తేదీ లోపు నిర్మాణాలు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## అక్రమ ఇసుక తవ్వకాలు శీర్షికకు స్పందన

**రావులపాలెం, మేజర్ న్యూస్ :** రాత్రి వేళల్లో అక్రమ ఇసుక రవాణా అనే శీర్షికపై అధికారులు స్పందించారు. గత రెండు రోజులుగా సూర్య లో వెలువడిన శీర్షికలపై అధికారులు గట్టి నిఘా ఉంచి అక్రమ రవాణా లేకుండా చేయాలని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గోపాలపురం నందు రాత్రివేళ తవ్వకాలకు అడ్డుకట్ట వేశారు. ఇకపై అక్రమ తవ్వకాలు జరిపితే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

## వీర బాలదివస్ విజయవంతం చెయ్యాలి



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** 1704 డిసెంబర్ 26న బలిదానం చెందిన బాబా జోరావర్ సింగ్, బాబా ఫతే సింగల్ సిక్కుల పదవ గురువు గురుగోవింద్ సింగ్ చిన్న కుమారులు(సాహెబ్‌జాదేలు). వీరి ధైర్యసాహసాలను, త్యాగాలను స్మరించుకుంటూ ఈ ఏడాది నుంచి ప్రతి ఏటా డిసెంబర్ 26న 'వీర బాల్ దివస్' కార్యక్రమం నిర్వహించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం నిశ్చయించింది. ఈమేరకుఆదివారం బిజెపి నాయకులు డాక్టర్ దొరకపూడి చిన్నయ్య దొర ఆధ్వర్యంలో సామర్లకోట వారి కార్యాలయంలో బిజెపి అధికార ప్రతినిధి వీర బాల దివస్ రాష్ట్ర కన్వీనర్ పెదిరెడ్ల రవి కిరణ్ సమక్షంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిక్కుల గురువు గురుగోవింద్ సింగ్ కుమారులైన ఫతే సింగ్, జొరావర్ సింగ్ లు ఇద్దరు ఒకరు ఐదు సంవత్సరాల మరొకరు ఏడు సంవత్సరాల వయస్సులో దేశం కోసం, ధర్మం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా సమర్పించిన వీర పుత్రులు.ఒకసారి గురు గోవింద సింగ్ ఆనందపూర్ కోటలో ఉండగా ఆ కోటపై ముగలాయిలు దాడి చేశారు. గురుగోవింద్ సింగ్ పుత్రుడైన అజిత్ సింగ్, జదు ఝూర్ సింగ్ లు (ఫతే సింగ్, జొరావర్ సింగ్ ల కంటే పెద్దవాళ్ళు) ఆయుద్ధంలో మొఘలులతో పోరాడి వీర మరణం పొందారు, దాంతో గురుగోవింద్ సింగ్ కుటుంబం ఆనందపూర్ ను వదలాల్సి వచ్చింది. ఆనందపూర్ ను వదిలిపెట్టే క్రమంలో గురుగోవింద్ సింగ్ కుటుంబం విడిపోయింది. ఆయన చిన్న కుమారులు జొరావార్ సింగ్ ఫతే సింగ్ లు వారి నానమ్మ గుజరీమాతతో కలిసి ఒక కార్మికుడి ఇంట్లో కొంతకాలం పాటు నివసించారు.

### చుక్కలుదుప్పి మాంసంతో పట్టుబడిన 4గురు వ్యక్తులు పై కేసు నమోద్ -ఎఫ్ ఆర్ వో ఉషా రాణి



**రాజవొమ్మంగి,:** మండలంలోని కింద్రపంచాయతీకి చెంది ముంజవరప్పాడు గ్రామంలో చుక్కలు దుప్పి మాంసంతో పట్టుబడిన 4గురు వ్యక్తులు పై కేసు నమోద్ చేసినట్లు ఎఫ్ ఆర్వో ఉషా రాణి తెలిపారు.శనివారం వారికీ వచ్చి న సమాచారం మేరకు ఆ గ్రామం లో దాడులు నిర్వహించి నలుగురు వ్యక్తులను అదుపులో కి తీసుకొని వారి వద్ద నుండి మాంసం స్వాధీనం చేసుకున్నట్లు ఆమె తెలిపారు.నిందుతులపై వన్యప్రాణులసంరక్షణ చట్టం 1972 ప్రకారం కేసునమోదు చేయడం జరిగిందన్నారు.ఈ దాడుల్లో ఎఫ్ఎస్‌వో రాము,ఎఫ్ బి వో లు ఆనంద్ బాబు,సూర్య ప్రసాద్,బేస్ క్యాంపు సిబ్బంది ఏ.కృష్ణప్రసాద్,వి.రమేష్ పాల్గొన్నారు.

## తోటివారితో ప్రేమానురాగాలతో జీవనం సాగిస్తే సమాజానికి మేలు



**అగిరిపల్లి,మేజర్ న్యూస్:** ప్రేమ తత్వమే క్రీస్తు మార్గమని, ప్రతి ఒక్కరూ తోటి వారితో ప్రేమానురాగాలతో జీవనం సాగిస్తే, సమాజానికి మేలు జరుగుతుందని సిఎస్ఐ కృష్ణ, గోదావరి అధ్యక్ష ఖండ ప్రాపర్టీస్ సెక్రటరీ, డీనరీ చైర్మన్ రెవ.జి.ఇమ్మానుయేల్ తెలిపారు. ఆగిరిపల్లి మండల పరిధిలోని కనసానపల్లి పరిశుద్ధ పౌలు సి.ఎస్.ఐ చర్చి ప్రాంగణంలో రెవ. డీకన్ కె.ఐజక్ జాన్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి గ్రాండ్ సెమి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక క్రిస్మస్ సందేశంలో అయన ప్రశంగిస్తూ ప్రతి ఒక్కరూ తోటివారితో ప్రేమానురాగాలతో జీవనం సాగిస్తే సమాజానికి మేలు జరుగు తుందని, క్రీస్తు అనుసరించిన మార్గంలో నడిచిన వారికి శాంతి సమాధానం కలుగుతుందని తెలిపారు. మానవుల పాప పరిహా రార్థం క్రీస్తు ఈ లోకంలో జన్మించారని అన్నారు.పాస్టర్లు క్రిస్మస్ కేక్ కోసి ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను, ధన్యత- ధన్యులు బైబిల్ పుస్తకాలను ఆవిష్కరించారు. క్రిస్మస్ కేక్, కొవ్వొత్తుల ప్రదర్శన, చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో పాస్టర్లు రెవ. జె.ఆనం దరావు, శామ్యూల్, భగవాన్ దాస్, ఆమోసు,అధిక సంఖ్యలో భక్తులు, విశ్వాసులు, సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి ట్రాక్టర్ బోల్తా : ట్రాఫిక్‌కు అంతరాయం





**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** పట్టణంలో బుధవారపు వీధి సెంటర్ నందు అతి వేగంగా వెళ్తున్న గడ్డి ట్రాక్టర్ ఆదివారం రాత్రి మలుపు తిరిగే దారిలో బోల్తా పడింది, దీనివల్ల ట్రాఫిక్ కు అంతరాయం కలిగింది.కొద్దిసేపటి తరువాత జెసిబి సహాయంతో ట్రాక్టర్‌ను తొలగించారు. దినితో పెను ప్రమాదం తప్పింది. అనునిత్యం రద్దీగా ఉండే ఈ సెంటర్లో ఇలా జరగడం వలన ప్రజలు పలు ఇబ్బందులు పడ్డారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి






**రావులపాలెం, మేజర్ న్యూస్ :** రావులపాలెం సిఆర్‌సి సౌజన్యంతో ఆంధ్ర రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి 50వ జూనియర్స్ బాలురు, బాలికలు కబడ్డీ పోటీలను శనివారం రాష్ట్ర క్రీడలశాఖ మంత్రి ఎం.రాంప్రసాద్ రెడ్డి ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భముగా మంత్రి మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యాన్నిస్తాయని, అదివారం నుండి నాలుగు రోజులు పాటు పోటీలు జరుగుతాయని వారు పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ పాఠశాల స్థాయి నుంచి క్రీడల కొరకు ప్రత్యేక ప్రణాళికలు చదువుతో పాటు రూపొందించే విదంగా చర్యలు చేపట్టారని వారు పేర్కొన్నారు. ఈ కబడ్డీ పోటీలు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు విక్టరీ వెంకటరెడ్డి ఇక్కడ ఏర్పాటు చేయడం అందుకు అన్నివిధాలా సిఆర్‌సి సహకరించడం అభినందనీయమని వారు అన్నారు. ఈ పోటీల్లో ఉమ్మడి పదమూడు జిల్లాల నుంచి బాలుర విభాగంలో పదమూడు, బాలికల విభాగంలో పదమూడు జట్లు లిక్ అండ్ నాకౌట్ పద్ధతిలో తలపడతాయి. ఇందులో పాల్గొనే క్రీడాకారులను మంత్రి, ఎమ్మెల్యే పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ డిప్యూటీ ఛైర్మెన్, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి నాయకులు ఆకుల రామకృష్ణ, కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షా కార్యాదర్శిలు గొలుగులూరి వెంకటరెడ్డి, వై.శ్రీకాంత్, సిఆర్‌సి అధ్యక్షులు నాగమోహన్ రెడ్డి, కార్యదర్శి అశోక్ రెడ్డి, డైరెక్టర్ లు చిన్నం తేజరెడ్డి, నల్లమిల్లి వీర రాఘవ రెడ్డి, సూర్య టైల్స్ అధినేత సూర్య, ప్రముఖ పారిశ్రామికవేత్త సత్తి రామకృష్ణరెడ్డి, నందం సత్యనారాయణ, కంఠంశెట్టి శ్రీనివాస్, చల్ల ప్రభాకర్,కబడ్డీ అసోసియేషన్ సభ్యులు, నాయకులు తదితరులు హాజరయ్యారు.

## నగరంలో ట్రాఫిక్ సమస్యలు తీర్చడానికి కృషి చేస్తున్నాము

**- కమిషనరు కేతన్ గార్గ్**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాజమహేంద్రవరం నగరములో ట్రాఫిక్ సమస్యలు తీర్చడానికి ట్రాఫిక్ పోలీసు విభాగముతో కలిసి ప్రణాళిక తయారు చేస్తున్నామని కమిషనరు కేతన్ గార్గ్, పేర్కొన్నారు. ది. 22-12-2024వ తేదీ సాయంత్రము ట్రాఫిక్, నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగు, పబ్లిక్ హెల్త్ విభాగాల అధికారులతో కలిసి నగరములోని ముఖ్య కూడళ్లను పరిశీలించారు. ఈ సందర్భముగా కేతాన్ గార్గ్ మాట్లాడుతూ నగరములో ముఖ్య కూడళ్లలో పార్కింగు సమస్య అధికముగా ఉందని, ప్రజలు తమ వాహనాలను ఇస్తానురీతిగా నిలుపుదల చేస్తున్నారని, అందువలన వాహనాల కదలికలకు అంతరాయము కలుగుటయే కాకుండా, ప్రమాదాలు జరగడం, వాహనదారుల మధ్య గొడవలు జరగడం నిత్యము గమనించడము జరుగుతుందని, వీటన్నిటికీ పరిష్కారము కనుగొనే విధముగా ప్రణాళిక రచించడం జరుగుతుందని అన్నారు. ప్రజలు తమ వాహనాలను కూడళ్లకు 50 అడుగుల దూరములో నిలిపి ఉంచడానికి స్థలము కేటాయించుట జరుగుతుందని, ద్విచక్ర వాహనాలు మరియు కార్లు వేరు వేరుగా నిలిపేలా చూస్తామని అందువలన పాదచారులకు ఎటువంటి సమస్య లేకుండా ఉంటుందని తెలియచేసారు. ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన పరికరాలు, సామగ్రి వివరాలు పూర్తి స్థాయిలో తయారు చేయాలని ఆదేశించారు. నగర పాలక సంస్థ ప్రణాళికా విభాగము మరియు ట్రాఫిక్ పోలీసు విభాగము సమిష్టిగా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమములో సిటీ ప్లానరు జి.కోటయ్య, డిప్యూటీ సిటీ ప్లానరు సి.హెచ్.సత్యనారాయణ రాజు, మునిసిపల్ హెల్త్ ఆఫీసరు ఎ.వినూత్న, ట్రాఫిక్ పోలీసు విభాగము అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడారంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

**- శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు**
**- రాజమండ్రి వేదికగా క్రీడారంగం అభివృద్ధి**
**- రూరల్ ఎమ్మెల్యే గోరంట్లతో కలిసి కేవీకే పరిశీలన**



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వాలు మారినా క్రీడాప్రాధాన్యతలు మారకూడదనే దృఢ సంకల్పంతో సీఎం నారా చంద్రబాబు నాయుడు క్రీడారంగాభివృద్ధికి కృషి చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ(శాప్) ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు.రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరితో కలిసి స్థానిక నాగులాచెరువులోని క్రీడావికాస కేంద్రాన్ని(స్టేడియం) ఆదివారం ఆయన సందర్శించారు. అసంపూర్తిగా నిలిచి పోయిన క్రీడావికాస కేంద్రాన్ని పరిశీలించి నిర్మాణ పనులపై డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ అధికారులు, ఇంజినీరింగ్ అధికారులను ఆరా తీశారు. నిర్మాణం పనులు నిలిచిపోవడానికి కారణాలు తెలుసుకుని వెంటనే పనులను ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తొలుత రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హయాంలో టీడీపీ పాలనలో రాజమండ్రి నగరం నడిబొడ్డున ఆట స్థలాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ గ్రౌండులో పలు క్రీడలు నిర్వహించేలా సీఎం చంద్రబాబు గారు నిధులు మంజూరు చేసి పునాదులు కూడా వేశారన్నారు. కానీ గత వైసీపీ ప్రభుత్వం క్రీడారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం క్రీడావికాస కేంద్రాల నిర్మాణాలను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు.

## దివ్యాంగులకు సంపూర్ణ సహకారం : టిడిపి రాష్ట్ర నేత శ్రీధర్



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం బి.వి.ఆర్ కళా కేంద్రం నందు తాడేపల్లిగూడెం మం డలం దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దివ్యా ంగులకు ఆటల పోటీలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో హర్షవర్ధన్ పబ్లిక్ స్కూల్ రాజమండ్రి చైర్మన్ దిశెట్టి హరి ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని దివ్యాంగుల చట్టం 2016 పై అవగాహన కల్పించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గొర్రెల శ్రీధర్ మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు

తాడేపల్లిగూడెం జనసేన నాయకులు వర్ధన పల్లి కాశి మాట్లాడుతూ దివ్యాంగుల సంఘం ఏర్పాటుకు స్థలము కేటాయింపు కోసం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసాస్ రాష్ట్ర అధ్యక్షులు అల్లాడి నటరాజ్ ఎన్ పి ఆర్ డి జిల్లా అధ్యక్షులు కుందేటి జయరాజు ఉప అధ్యక్షులు ఎం.వి రాఘ వేంద్ర రెడ్డి,తాడేపల్లిగూడెం దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్య క్షులు కొత్త వీర్రాజు తాడేపల్లిగూడెం దివ్యాంగుల సమైక్య అధ్యక్షులు పులిమి లక్ష్మణరావు,తాడేపల్లిగూడెం దివ్యాంగుల నాయ కులు ఆమంచి నాని కోరసిక శ్రీనివాసరావు ఏఎస్ భాను టి బాలాజీ తదితర నాయకులు పాల్గొన్నారు భవిత స్కూల్ ప్రత్యేక ఉపాధ్యాయులు ఎస్.కె బాల ఈశ్వరయ్య బి నాగలక్ష్మి దివ్యాంగుల పిల్లలకు వారు చేస్తున్న సేవలు వివరించినారు. విచ్చేసిన దివ్యాంగులు అందరికీ బహుమతులు ప్రదానం జరిగింది